
epaper.prajashankaravam.com
తెలుగు డైలీ ఈ-పేపర్
RNI NO: TELTEL/2022/85170
# ప్రజా శంఖారావం
తెలుగు దిన పత్రిక
ప్రతి అక్షరం.. ప్రజా స్వరం..
PRAJA SHANKARAVAM TELUGU DAILY
పేజీలు 8
బుధవారం 27.08.2025 | సంపుటి: 03 | సంచిక: 225 | వెల: రూ. 3/- | ఎడిటర్: పుట్టి మురళి
హైదరాబాద్ | ఆదిలాబాద్ | నిర్మల్ | నిజామాబాద్ | కామారెడ్డి | జగిత్యాల | మంచిర్యాల | సిద్దిపేట్ | రాజన్న సిరిసిల్ల | సంగారెడ్డి | మెదక్

## విలేకరులు కావలెను
"ప్రజా శంఖారావం" తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.
"ప్రజా శంఖారావం" తెలుగు దినపత్రిక.
సంప్రదించాల్సిన చిరునామా..
నిజామాబాద్ సెల్ : 9440731515



# భారత ఎగుమతులపై 50శాతం సుంకాలు

## సవాళ్లకు సిద్ధంగా ఉన్నామన్న ఆర్‌బీఐ

### నేటి నుంచే అమల్లోకి రానున్న ట్రంప్ ఆదేశాలు

అమెరికాలోని డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం భారతదేశం నుండి దిగుమతి చేసుకునే అనేక వస్తువులపై 50 శాతం కొత్త సుంకం విధిస్తూ అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ టారిఫ్ ఆగస్టు 27, 2025 అర్ధరాత్రి 12:01 నుండి అమల్లోకి రానుందని యుఎస్ అధికారిక నోటీసు విడుదల చేసింది. కాగా రష్యా నుండి చమురు కొనుగోలు చేయడం ద్వారా భారత్ ఉక్రెయిన్ యుద్ధంలో మాస్కోకు పరోక్షంగా ఆర్థిక సహాయం అందిస్తున్నదని అమెరికా ఆరోపణలు గుప్పిస్తున్న సంగతి విదితమే. 2



## వినాయక చవితి శుభాకాంక్షలు



పాఠకులు, ప్రకటనకర్తలు, శ్రేయోభిలాషులకు వినాయక చవితి శుభాకాంక్షలు. పండుగ సందర్భంగా నేడు మా కార్యాలయానికి సెలవు. గురువారం పత్రిక వెలువడదు. పునర్దర్శనం శుక్రవారం.

- చీఫ్ ఎడిటర్

# స్థానిక ఎన్నికలకు కసరత్తు

## 28లోపు ముసాయిదా జాబితా ప్రకటన

వచ్చే నెల 2న ఓటర్ల తుది జాబితా విడుదల

పోలింగ్ కేంద్రాలు, నిర్వహణపై ఆదేశాలు



**హైదరాబాద్, ఆగస్ట్ 26:** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తును ముమ్మరం చేసింది. అందులో భాగంగా మంగళవారం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ క్రమంలో నోటిఫై చేయబడిన అన్ని గ్రామ పంచాయతీల్లోని ఫోటో ఓటర్ల జాబితాను తయారు చేసి ప్రచురించాలని పంచాయతీ అధికారులను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా తయారీ ప్రచురణ కోసం షెడ్యూల్ సైతం విడుదల చేసింది. ఆగస్టు 28వ తేదీ లోపు గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ చేసి గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డుల

మిగతా 2 లో

# బీహార్‌లో రాహుల్ ఓటర్ అధికార యాత్ర

## సీఎం రేవంత్, డిప్యూటీ భట్టి, మంత్రులు హాజరు



బీహార్‌లో ఓటర్ అధికార యాత్ర తిరిగి ప్రారంభమైంది. మంగళవారం బీహార్‌లోని సుపాల్‌లో సాగుతున్న ఓటర్ అధికార్ యాత్రలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతో కలసి ప్రియాంకగాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సహా పలువురు మంత్రులు ఈ యాత్రలో పాల్గొన్నారు. 2

# గవర్నర్లకు విచక్షణాధికారం



### ఆర్థిక బిల్లులును కూడా అడ్డుకోవచ్చు

### ఇది సమస్యాత్మ అంశమని సుప్రీం అభిప్రాయం

గవర్నర్ అధికారాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆర్టికల్ 200 ప్రకారం బిల్లులను ఆపే అధికారం గవర్నర్‌కు ఉంటే.. మనీ బిల్లులను ఆపే అధికారం కూడా గవర్నర్‌కు ఉంటుందని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ అంశం కొంత సమస్యాత్మకమనేనని రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది. 2

## అత్యాచార నిందితుడికి 51ఏళ్ల జైలు

- నల్లగొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు
- బాధితురాలికి 7 లక్షల పరిహారానికి ఆదేశం
- బలమైన సాక్ష్యాధారాలు దాఖలు చేసిన పోలీసులు

2



## 30 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

- కాళేశ్వరం కమిషన్‌పై చర్చించే అవకాశం
- 29వ తేదీన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం
- స్థానిక ఎన్నికల నిర్వహణపై కీలక నిర్ణయం

2



## నన్ను ఫుట్ బాల్ ఆడుకుంటున్నారు

బీజేపీ సంస్థాగత కార్యదర్శికి ఫుట్‌బాల్ ఇచ్చి ఎంపీ కొండా నిరసన 2



## తిరుమల పవిత్రతలో రాజీలేదు



### భూమన తీరుపై మండిపడ్డ టిటిడి ఛైర్మన్

తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడేందుకు చిత్తశుద్ధితో పని చేస్తున్నామని టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. ముంతాజ్ హోటల్ వ్యవహారంపై ఆయన మాట్లాడారు. 3

- క్లౌడ్‌బరస్ట్‌తో కశ్మీర్‌లో నలుగురు మృతి
- ఛత్తీస్‌గఢ్‌లో వరదల్లో కొట్టుకపోయిన నలుగురు
- కొండచరియలు విరిగిఐదుగురు దుర్మరణం

వివరాలు లోపలి పేజీల్లో

## మాది దేవుళ్ల పార్టీ

### కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావడం కల్ల



3

- ఇచ్చిన హామీలు నిలుపుకోలేక నానా తంటాలు
- ఓట్ చోరీ అంటూ ప్రజలను అవమానిస్తున్న కాంగ్రెస్
- ఓట్ చోరీ జరిగితే బిజెపి 16 సీట్లు గెలిచేది
- టీపీసీసీ చీఫ్ వ్యాఖ్యలకు బండి సంజయ్ కౌంటర్



2

## వైష్ణోదేవి యాత్ర నిలిపివేత

### కొండచరియలు విరిగి ఐదుగురు దుర్మరణం

వైష్ణోదేవి ఆలయానికి వెళ్లే మార్గంలో కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ప్రమాదంలో ఐదుగురు మృతి చెందగా.. 14 మంది తీవ్రంగా గాయపడ్డారు.